VC NEWS

వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ మంగళవారం 06 అక్టోబర్ 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:04 సంచిక: 98

9లోగా రూ.లక్ష కట్టకపోతే
ఇందిరమ్మ ఇల్లు రద్దు!

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

భారత్ కీలక శక్తిగా ఎదుగుతోంది

ఏఐ, వాణిజ్యంలో కలిసి పనిచేస్తాం

స్విస్ ప్రెసిడెంట్ గై పార్మెలిన్

100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు

అంతర్జాతీయ దౌత్య రంగంలో భారత్ అత్యంత కీలకమైన శక్తిగా ఎదుగుతోందని స్విట్జర్లాండ్ ప్రెసిడెంట్ గై పార్మెలిన్ ప్రశంసించారు. గ్లోబల్ గవర్నెన్స్, సాంకేతిక రంగాలలో కూడా న్యూఢిల్లీ కీలక పాత్ర పోషిస్తుందని కొనియాడారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు 3 రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఢిల్లీ విచ్చేసిన ఆయన, ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరిపిన అనంతరం ఉమ్మడి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రపంచం ఒకవైపు రాజకీయంగా, భౌగోళికంగా విభజనకు గురవుతున్న తరుణంలో భారత్ వంటి దేశాలతో భాగస్వామ్యం అత్యంత కీలకం అని మాట్లాడారు. ఏ అంతర్జాతీయ వేదిక అయినా భారత్ చర్చలు, సహకారానికి ఇస్తున్న ప్రాధాన్యాన్ని కూడా తాము అనుసరిస్తామని తెలిపారు.

న్యూఢిల్లీ, అక్టోబర్ 05 : గ్లోబల్ టెక్నాలజీ చర్చల్లో అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాతినిధ్యాన్ని పెంచడంలోనూ భారత్ అసాధారణ నాయకత్వ పటిమను ప్రదర్శించిందని పార్మెలిన్ అన్నారు. ఈ క్రమంలోనే 2026 ఫిబ్రవరిలో న్యూఢిల్లీ వేదికగా భారత్ నిర్వహించిన 'ఏఐ ఇంపాక్ట్ సమిట్ 2026' గొప్ప విజయాన్ని సాధించిందని ప్రశంసలు కురిపించారు. దీనికి 88 దేశాలు, ఇతర అంతర్జాతీయ సంస్థలు ఆమోదించాయని ఆయన గుర్తు చేశారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించే ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ విధానం ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సాంకేతిక ప్రయోజనాలు కొన్ని దేశాలు, సంస్థలకే పరిమితం కాకుండా ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు చేరేలా భాగస్వామ్యం కల్పించడానికి, ఏఐ పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వడానికి స్విట్జర్లాండ్ కృషి చేస్తుందన్నారు. 2027 జూన్‌లో జెనీవాలో స్విట్జర్లాండ్ నిర్వహించబోయే తదుపరి గ్లోబల్ ఏఐ సమిట్‌కు భారత్‌ను కీలక భాగస్వామిగా పరిగణిస్తున్నట్లు పార్మెలిన్ పేర్కొన్నారు. ఇక్కడ ఆమోదించిన 'న్యూఢిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్' మార్గదర్శకాల

-మిగతా 2 లో..

03

హైకోర్టు తాత్కాలిక ప్రధాన
న్యాయమూర్తిగా జస్టిస్ సామ్ కోషి

ఇరాన్-అమెరికా మధ్య సంఘర్షణల వల్లే
ఇంధన సంక్షోభం

కానీ సవాళ్లను అధిగమిస్తామనే నమ్మకం ఉంది

భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ వెల్లడి

03

సింగరేణి కార్మికులకు పండుగ బొనాంజా

ఒక్కో ఉద్యోగికీ రూ.1,10,250 బోనస్.

బోనస్‌పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కీలక ప్రకటన

దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకుని సింగరేణి కార్మికులకు కేంద్రం బోనస్‌ను ప్రకటించింది. ఈ మేరకు ఒక్కో ఉద్యోగికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, సింగరేణి భవిష్యత్తు కోసం యాజమాన్యం, కార్మికులు మరింత సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రస్తుత అవసరాలు, భవిష్యత్తు దృష్ట్యా సింగరేణి కూడా బొగ్గు ఉత్పత్తిని మరింతగా పెంచేందుకు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు.

02

సింగరేణి బొగ్గు ఉత్పత్తి సంస్థ మాత్రమే కాదు. సింగరేణి పరిశ్రమ మన తెలంగాణ రాష్ట్రానికి కొంగు బంగారం. లక్షలాది కుటుంబాలకు జీవనాధారం. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో కీలక భాగస్వామి అని అన్నారు. దేశ ప్రగతిలో, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి మరింత కీలకపాత్ర పోషించాలని కిషన్‌రెడ్డి ఆకాంక్షించారు.

ఫారం 6ను చట్టవిరుద్ధంగా, ఏకపక్షంగా మార్చారు

మార్చారనేది నిస్సందేహంగా రుజువైంది

నిబంధనలకు విరుద్ధంగా సీఈసీ నిర్ణయాలు

సిఈసి జ్ఞానేష్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలి

ఫారమ్-6 మార్పులపై రాహుల్ తీవ్ర విమర్శలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 05 : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సమయంలో ఫారమ్-6 మార్పులను తాము ఆమోదించలేదని సుప్రీం కోర్టు స్పష్టం చేసిన వేళ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. జ్ఞానేశ్ కుమార్ నిబంధనలకు విరుద్ధంగా, ఏకపక్షంగా ఫారమ్-6లో మార్పులు చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంపై జరిగిన ఈ నేరపూరిత దాడిలో జుజుజతో పాటు బాధ్యులైన ప్రతి ఒక్కరినీ జవాబుదారీగా నిలదీస్తామని ఆయన హెచ్చరించారు. జ్ఞానేష్ కుమార్ ఫారం 6ను చట్టవిరుద్ధంగా, ఏకపక్షంగా మార్చారని ఇప్పుడు నిస్సందేహంగా రుజువైందని అన్నారు. బీజేపీకి సహాయం చేయడానికి ఆయన తన పదవిని దుర్వినియోగం చేస్తున్నాడనడానికి ఇది మరో రుజువు అని తెలిపారు. తన ఆరోపణకు మద్దతుగా గతంలో ఈసీఐ విడుదల చేసిన పత్రికా ప్రకటన చిత్రాన్ని కూడా పంచుకున్నారు. అందులో "సర్ కోసం

-మిగతా 2 లో..

వారసత్వ కట్టడాలను కూల్చేసే పన్నాగం

బొగ్గు గని ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలి

లేకుంటే పెద్ద ఎత్తున మేం ఉద్యమిస్తాం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదారాబాద్, అక్టోబర్ 05 : రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రంలో భూములు దోచుకోవడం అయిపోయింది. ఇక భూముల లోపల ఉన్న సంపద దోచుకొని, వారసత్వ కట్టడాలను కూల్చడానికి రేవంత్ సర్కార్ కుట్రలు పన్నుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ మేరకు ఎక్స్ లో ఆరోపించారు. రామప్ప దేవాలయానికి అతి సమీపంలో ఓపెన్ కాస్ట్ బొగ్గు గని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడం దారుణమని అన్నారు. మీటర్ల కొద్ది లోతులో తవ్వకాలు, బ్లాస్టింగ్స్ చేయడం వల్ల తెలంగాణ శిల్పకళకు ప్రతిరూపం, యునెస్కో ద్వారా ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాల యానికి, రామప్ప చెరువుకు తీవ్ర ముప్పు వాటిల్లనుందని ఆందోళన వ్యక్తం చేశారు. వారసత్వ సంపదను ధ్వంసం చేసే కుట్రలను బీఆర్ఎస్ వ్యతిరేకిస్తుందని వెల్లడించారు. ప్రఖ్యాత రామప్ప దేవాలయానికి హాని చేసే ఓపెన్ కాస్ట్ బొగ్గు గని ప్రతిపాదనను వెంటనే వెనక్కి తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

సచివాలయానికి నిలిచిన మంచినీటి సరఫరా!?

హైదారాబాద్:తెలంగాణ రాష్ట్ర సచివాల యానికి మంచినీటి సరఫరా నిలిచిపోయిం దంటూ కొన్ని వార్తా ఛానళ్లలో ప్రసారమైన కథనాలపై హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (జలమండలి) స్పందించింది. సచివాలయానికి జలమండలి నుంచి అందించే మంచినీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. సచివాలయానికి మంచినీటి సరఫరా నిలిచిపోయిందన్న సమాచారం వెలువడిన వెంటనే జలమండలి అధికారులు స్పందించారు. ఆర్‌అండ్‌బీ అధికారులతో కలిసి సచివాలయంలోని మంచినీటి సంపును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ తనిఖీల్లో సంపులో నీటిమట్టం పూర్తిస్థాయిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో సచివాలయానికి నీటి సరఫరా నిలిచిపోయిందన్న వార్తల్లో వాస్తవం లేదని జలమండలి స్పష్టం చేసింది.

వణికిస్తున్న అనుమానాస్పద వైరస్

రష్యా ల్యాబ్‌లో గుర్తుతెలియని ఇన్ఫెక్షన్?

ఒకరు మృతి.. వందలమంది క్వారంటైన్

అప్రమత్తమైన అమెరికా, ప్రపంచ దేశాలు!

న్యూఢిల్లీ, అక్టోబర్ 05 : రష్యాలో కొత్త ఇన్ఫెక్షన్ భయాలు చెలరేగాయి. సైబీరియాలోని ఓ పరిశోధన కేంద్రంలో పనిచేసే ల్యాబ్ టెక్నీషియన్ తెలియని ఇన్ఫెక్షన్‌తో మరణించడంతో, అధికారులు ముందు జాగ్రత్త చర్యగా వందల మందిని క్వారంటైన్‌లో ఉంచారు. అమెరికా విదేశాంగ శాఖ ఈ వార్తపై స్పందించింది. ఈ ఇన్‌ఫెక్షన్/ వ్యాధి గురించి కచ్చితమైన సమాచారాన్ని వెంటనే విడుదల చేయాలని మాస్కోను కోరింది. అమెరికా విదేశాంగ శాఖకు చెందిన ఓ అధికారి మీడియాతో మాట్లాడుతూ, ఆగ్నేయ సైబీరియాలో వెలుగుచూసిన ఈ ఇన్‌ఫెక్షన్

-మిగతా 2 లో..

మమ్మల్ని ఎవరూ పెళ్లి చేసుకోవడం లేదు సార్!

సీఎం ఎదుట గోడు వెళ్లబోసుకున్న యువ రైతు

కర్ణాటకలో ఓ యువరైతు వింత విజ్ఞప్తి

మైసూరు, అక్టోబర్ 05 : కర్ణాటకలో ఓ యువరైతు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు చేసిన ఓ విజ్ఞప్తి ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. గ్రామాల్లో యువ రైతులకు పెళ్లిళ్లు కావడం లేదని, ఈ తీవ్రమైన సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన కోరడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ సంభాషణకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా

-మిగతా 2 లో..

బోగస్ ఫారం-7లపై చర్యలు తీసుకోండి

దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు

అధికారులకు సీఈవో సుదర్శన్‌రెడ్డి ఆదేశం

హైదారాబాద్, అక్టోబర్ 05 : ఓట్ల తొలగింపు కోసం బోగస్ ఫారం-7 సమర్పిస్తే చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ముందే ప్రింట్ చేసిన ఫారం-7లు భారీగా సమర్పిస్తున్నట్లు సమాచారం అందుతోందని సీఈవో తెలిపారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇస్తే చట్ట ప్రకారం విచారణ జరిపి చర్యలు

-మిగతా 2 లో..



బోగస్ ఫారం-7లపై చర్యలు తీసుకోండి

(మొదటిపేజీ తరువాయి)

తీసుకోవాలని స్పష్టం చేశారు. అనర్హులకు ఓటు ఉన్నట్లయితే అభ్యంతరం వ్యక్తం చేస్తూ తొలగించాలని కోరుతూ ఫారం 7 సమర్పించాల్సి ఉంటుంది. అయితే హైదరాబాద్‌లోని ముషీరాబాద్, గోషామహల్, చంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో కొందరి ఓటు తొలగించేందుకు భారీగా బోగస్ ఫారం-7లు సమర్పిస్తున్నారని ఇటీవల సీఈవోకు కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. దీంతో అప్రమత్తమైన సీఈవో కార్యాలయం రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల ఎన్నికల అధికారులకు ఆదేశాలు జరిపింది. ఫారం-7లపై క్షుణ్ణంగా విచారణ జరిపిన తర్వాతే ఓటు తొలగించాలని స్పష్టం చేసింది. ఫారం-7తో పాటు కొత్త ఓటు కోసం ఫారం-6 ఇతర అప్లికేషన్‌లలో కూడా ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం, డిక్లరేషన్ ఇస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందేనని సీఈవో స్పష్టం చేశారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు ఎల్లుండితో ముగియనుంది. ర్?లో భాగంగా తెలంగాణలో అనేక ప్రాంతాల్లో ఎవరి పేర్లు తొలగించాలో పేర్కొంటూ ప్రింటెడ్? ఫారం-7 పత్రాలు లభించాయి. హైదరాబాద్? పరిధిలోని ముషీరాబాద్? నియోజకవర్గంలోని పోలింగ్? బూత్? పరిధిలో పత్రాలు లభించాయని సుదర్శన్?రెడ్డికి కాంగ్రెస్? పార్టీ ఎన్నికల విభాగం నేతలు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్? బహదూర్?పుర నియోజకవర్గంలో ప్రింటెడ్? పారం-7 పత్రాలు శుక్రవారం దర్శనమిచ్చాయి. తాజాగా శనివారం గోషామహల్? నియోజకవర్గంలోనూ లభించాయి. దీంతో అసలు ఈ పత్రాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి. ఎవరు వీటిని ప్రింట్? చేస్తున్నారు. బీఎల్?వోలకు ఎవరు ఇస్తున్నారు. ఎవరైనా ప్రణాళిక ప్రకారం చేస్తున్నారా అనే అనుమానం రాజకీయ పార్టీల్లో నెలకొంది. ఫారం-6ను వినియోగించి కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. అదే ఫారం-8 ను వినియోగించి అడ్రస్?లో మార్పులు, పేర్లలో తప్పులను సరిచేసుకొనే అవకాశం ఉంది. అయితే ఫలానా వ్యక్తి ఓటును తొలగించాలని దరఖాస్తు చేసుకోవాంటే ఫారం-7ను వినియోగించుకోవాల్సి ఉంటుంది. సంబంధిత ఓటరుపై అనుమానం కలిగినా, అది నకిలీ ఓటు లేదా డూప్లికేట్? ఓటు అని సందేహం కలిగినా, సంబంధిత ఓటరు మృతి చెందినా, వ్యక్తులు సంబంధిత చిరునామాలో లేకపోయినా ఇలా అనేక కారణాలతో ఫారం-7 ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. ఇక్కడి లభించిన వాటిలో తొలగించాల్సిన ఓటరు వివరాలను ఫారం-7లో ప్రింట్? చేసి వాటిని కట్టలు కట్టలుగా తెచ్చి బీఎల్?వోలకు ఇస్తుండటంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అవగాహన ఉన్న బీఎల్?వోలు ఎవరూ ఇలాంటి ప్రింటెడ్? పారాలను తీసుకోరు. ఈ విషయం తెలియని వారు స్వీకరించి ముందుకువెళ్లే అవకాశం ఉంది. అలా జరగడంతోనే ఈ విషయం వెలుగులోకి వచ్చింది. గ్రేటర్? హైదరాబాద్? పరిధిలోని ఈ తరహా ఘటనలు బయటకు వస్తుండటంతో ఎన్నికల అధికారులు దృష్టి సారించారు. ముషీరాబాద్? నియోజకవర్గంలో జరిగిన ఘటనపై విచారణకు ఆదేశించారులో తెలంగాణలో ఇప్పటి వరకు ఫలానా వారి ఓట్లను తొలగించాలంటూ ఎన్నికల అధికారులకు దాదాపుగా 29 వేల దరఖాస్తులు అందాయి. దీంతో తప్పుడు ఫారాలు సమర్పిస్తే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఈవో ఆదేశించారు. ఓటర్ల జాబితా నుంచి నిజమైన ఓటర్ల పేర్ల తొలగింపునకు ప్రీ-ఫిల్డ్ ఫారం-7 దరఖాస్తుల కుట్రపై హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్‌కు టీపీసీసీ ఫిర్యాదు చేసింది. టీపీసీసీ ఎన్నికల సమన్వయ కమిటీ చైర్మన్ పులిపాటి రాజేష్ కుమార్, సభ్యులు ఫిర్యాదు చేశారు. ముషీరాబాద్, బహదూర్‌పురా, గోషా మహల్ నియోజకవర్గాల్లో ఒకే తరహా ఘటనలు జరిగాయని ఆరోపించారు. ప్రీ-ఫిల్డ్ ఫారం-7లను ఎవరు తయారు చేశారు, ఎక్కడ ప్రింట్ చేశారు, ఎవరు పంపిణీ చేశారు? అనే దానిపై దర్యాప్తు చేయాలని కోరారు. ఓటర్ల వ్యక్తిగత ఎన్నికల సమాచారాన్ని ఎక్కడి నుంచి సేకరించారో తేల్చాలని కోరారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయం పాత్రపైనా కూడా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఆరోపణలు నిజమైతే రాజకీయ హోదాతో సంబంధం లేకుండా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఫారం 6ను చట్టవిరుద్ధంగా, ఏకపక్షంగా మార్చారు

(మొదటిపేజీ తరువాయి)

ఫారం 6కు జతచేసిన ప్రకటనను సుప్రీంకోర్టు సమర్థించింది. సర్ లేని కాలానికి, నిబంధనల (ఓటర్ల నమోదు నిబంధనలు 1960) ప్రకారం వర్తించే ఫారాలను ఉపయోగించాలి." అని అందులో ఉంది. మరోవైపు ప్రక్రియలో జరిగిన పేర్ల తొలగింపులు రాజ్యాంగం, ఎన్నికల ప్రక్రియ మౌలిక సూత్రాలకు పూర్తిగా విరుద్ధమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరిగాయని ప్రజలు ఇప్పుడు గ్రహించారని ఆమె స్పష్టం చేశారు. "జరిగిన ఈ తొలగింపులు మన రాజ్యాంగం, ఎన్నికల ప్రక్రియ స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టంగా తెలుస్తోంది. దీనిపై మేము నిరసన వ్యక్తం చేస్తున్నాం. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ప్రజలు గ్రహించారని నేను భావిస్తున్నాను. కాబట్టి మా నిరసనను కొనసాగిస్తాం." అని అన్నారు. సీఈసీ స్పష్టంగా, నిస్సందేహంగా అబద్ధం చెప్పారని కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ విరుచుకుపడ్డారు. ప్రధాని భయపడే జెన్ జెడ్ ఓటర్లను తొలగించడానికి సీఈసీ స్వయంగా ఫారం 6ను ఉద్దేశపూర్వకంగా సవరించారన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్? షాల ఆదేశాలతో రాజ్యాంగానికి తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. ఆప్ నేత మనీష్ సిసోడియా ఆ మార్పులపై ప్రశ్నలు లేవనెత్తారు. ఫారం 6ను మార్చడానికి జ్ఞానేష్ కుమార్ అనుమతి తీసుకోలేదని సుప్రీం కోర్టు స్పష్టంగా చెప్పిందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయని సిసోడియా అన్నారు. జ్ఞానేష్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మార్పులు ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు ప్రక్రియపై ప్రభావం చూపవచ్చని సిసోడియా ఆరోపించారు. ఫారం 6 అనేది ఒక దరఖాస్తు. దీని ద్వారా అర్హత ఉన్న వ్యక్తి మొదటిసారిగా ఓటర్ల జాబితాలో చేరాలని కోరుకుంటారు.

సింగరేణి కార్మికులకు పండుగ బొనాంజా

హైదారాబాద్, అక్టోబర్ 05 : దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకుని సింగరేణి కార్మికులకు కేంద్రం బోనస్‌ను ప్రకటించింది. ఈ మేరకు ఒక్కో ఉద్యోగికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, సింగరేణి భవిష్యత్తు కోసం యాజమాన్యం, కార్మికులు మరింత సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రస్తుత అవసరాలు, భవిష్యత్తు దృష్ట్యా సింగరేణి కూడా బొగ్గు ఉత్పత్తిని మరింతగా పెంచేందుకు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు. రానున్న దసరా, దీపావళి, నవరాత్రుల పండుగల కానుకగా సింగరేణి కార్మికులకు ఒక్కొక్కరికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయమైనది. దేశానికి వెలుగులు పంచేందుకు పగలు, రాత్రి కష్టపడి పనిచేస్తున్న సింగరేణి కార్మికుల శ్రమ వెలకట్టలేనిది. సింగరేణి బొగ్గు ఉత్పత్తి సంస్థ మాత్రమే కాదు. సింగరేణి పరిశ్రమ మన తెలంగాణ రాష్ట్రానికి కొంగు బంగారం. లక్షలాది కుటుంబాలకు జీవనాధారం. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో కీలక భాగస్వామి అని అన్నారు. దేశ ప్రగతిలో, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి మరింత కీలకపాత్ర పోషించాలని కిషన్? రెడ్డి ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్?లో ట్వీట్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కూడా సింగరేణికి ఇవ్వాల్సిన రూ.60 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. సింగరేణి కార్మికులకు ముందస్తు దసరా, దీపావళి సుభాకాంక్షలను కిషన్? రెడ్డి తెలియజేశారు.

భారత్ కీలక శక్తిగా ఎదుగుతోంది

(మొదటిపేజీ తరువాయి)

ఆధారంగానే తాము కూడా ముందుకు సాగుతామని వెల్లడించారు. భారత్- స్విట్జర్లాండ్ ఆర్థిక సంబంధాల్లో ఇండియా- యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ మధ్య జరిగిన (ట్రేడ్ అండ్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ అగ్రిమెంట్) కీలకంగా మారుతోంది. భారత్, స్విస్, నార్వే ఐస్‌లాండ్, లిక్టెన్‌స్టెయిన్‌లతో కూడిన మధ్య కుదిరిన ఈ డీల్ 2025, అక్టోబర్ 1 నుంచే అమల్లోకి వచ్చింది. ఈ డీల్ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, దీని అమలు తీరుపై తాము చాలా సంతోషంగా ఉన్నామని పార్మెలిన్ వెల్లడించారు. ఈ ఒప్పందం అమల్లోకి వచ్చాక స్విస్ కంపెనీల నుంచి ఆసక్తి బాగా పెరిగిందన్నారు. రానున్న సంవత్సరాల్లో భారత్- స్విట్జర్లాండ్ ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ఈ ఒప్పందం కీలకంగా మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడ ఒకవైపు స్విస్‌కు వినూత్న సాంకేతికతలు, పెట్టుబడి సామర్థ్యం, అంతర్జాతీయ కంపెనీలు ఉండగా, భారత్‌కు భారీ మార్కెట్, అత్యంత నైపుణ్యం కలిగిన మానవ వనరులు, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ ఉన్నాయని ఆయన వివరించారు. ఇలా రెండు వైపులా బలబలాలు ఇరు దేశాలకు మరింత ప్రయోజనం చేకూర్చే అవకాశాల్ని కల్పిస్తున్నాయని స్విస్ ప్రెసిడెంట్ చెప్పుకొచ్చారు. రవాణా, లాజిస్టిక్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో స్విస్ కంపెనీలు ఇప్పటికే భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టాయని వెల్లడించారు. మరోవైపు భారత్- స్విట్జర్లాండ్ స్నేహం శతాబ్దాల నాటిదని కొనియాడారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఈ మేరకు సోమవారం దిల్లీలో ప్రధానమంత్రి మోదీ, స్విస్ అధ్యక్షుడు గై పార్మెలిన్ సమావేశమై ద్వైపాక్షిక చర్చలు చేపట్టారు. కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత పటిష్టం చేసేలా అవగాహన ఒప్పందాలు చేసుకున్నారు. రాబోయే 15 ఏళ్లలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, పది లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలు లక్ష్యంగా ప్రతిష్టాత్మక ఆర్థిక రోడ్‌మ్యాప్‌ను ఆవిష్కరించారు. స్విస్ అధ్యక్షుడు గై పార్మెలిన్‌తో ద్వైపాక్షిక చర్చల అనంతరం నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు. భారత్- స్విట్జర్లాండ్ స్నేహం శతాబ్దాల నాటిది. ఆవిష్కరణ, మౌలిక సదుపాయాలు, అధునాతన సాంకేతికత నేడు మన పునాదికి బలమైన స్తంభాలుగా ఉన్నాయి. నేటి శిఖరాగ్ర సమావేశంతో మన భాగస్వామ్యానికి కొత్త వేగాన్ని, కొత్త శిఖరాలను అందించబోతున్నాం. ఇది పెట్టుబడి, ఆవిష్కరణ, ఉద్యోగాలు, పరస్పర శ్రేయస్సు కోసం రూపొందించిన ఒక ప్రతిష్టాత్మక ప్రణాళిక. దీనితో రాబోయే 15 ఏళ్లలో భారతదేశంలో 100 బిలియన్ దాలర్ల పెట్టుబడి, 10 లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలను సాధిస్తాం. స్విట్జర్లాండ్‌లో భారతదేశ ఎగుమతులకు మార్కెట్?ను పెంచడానికి, రెండు దేశాల మధ్య పెట్టుబడులను మరింత సులభతరం చేయడానికి మేము అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నాం. దీనివల్ల స్విట్జర్లాండ్‌కు భారతదేశ వ్యవసాయ, ఫార్మా, వస్త్ర, ఇంజినీరింగ్ వస్తువుల ఎగుమతి పెరుగుతుంది. అదే సమయంలో బయోటెక్, లైఫ్ సైన్సెస్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి భారతదేశంలోని ముఖ్యమైన రంగాల్లోకి కొత్త స్విస్ పెట్టుబడులను ఆకర్షిస్తాం. ప్రజల మధ్య సంబంధాలే మన భాగస్వామ్యానికి అతిపెద్ద బలం. ఈ రోజు సంతకం చేసిన మైగ్రేషన్ అండ్ మొబిలిటీ పార్టనర్‌షిప్ అగ్రిమెంట్, యంగ్ ప్రొఫెషనల్స్ అగ్రిమెంట్‌తో స్విట్జర్లాండ్‌లో భారతీయ విద్యార్థులు, పరిశోధకులకు అనేక కొత్త అవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, చట్టబద్ధమైన పాలన, సంప్రదింపులు, దౌత్యం పట్ల భారత్- స్విట్జర్లాండ్ ఒకే విధమైన నిబద్ధతను పంచుకుంటున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచ శాంతి, స్థిరత్వాన్ని పెంపొందించడానికి ఇరు దేశాలు తమ సహకారాన్ని కొనసాగిస్తాయని అభిప్రాయపడ్డారు. పెరుగుతున్న అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు అత్యంత కీలకమని ఇరు దేశాలు భావిస్తున్నాయని వ్యాఖ్యానించారు. "భారత్, స్విట్జర్లాండ్ రెండూ ప్రజాస్వామ్య విలువలు, చట్టబద్ధమైన పాలన, సంప్రదింపులు, దౌత్యాన్ని విశ్వసిస్తాయి. ప్రపంచ శాంతి, స్థిరత్వం కోసం మేం కలిసి పనిచేస్తాం. ఉక్రెయిన్, పశ్చిమాసియా ఇలా ఎక్కడైనా శాంతి కోసం చేసే ప్రతి అర్థవంతమైన ప్రయత్నానికి భారతదేశం నిరంతరం మద్దతు ఇచ్చింది. పెరుగుతున్న ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు అవసరమనే విషయంలో కూడా మేమిద్దరం ఏకీభవిస్తున్నాం." అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. భారత్, యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ మధ్య చారిత్రాత్మక వాణిజ్య, ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం అమలు తర్వాత ద్వైపాక్షిక సంబంధాల్లో వేగం పెరుగుతుందని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ఈ క్రమంలోనే అధ్యక్షుడు గై పార్మెలిన్‌ను ప్రశంసించారు. "స్విట్జర్లాండ్ అధ్యక్షుడికి స్వాగతం పలకడం నాకు చాలా సంతోషంగా ఉంది. అన్నింటికంటే ముందు భారత్- స్విట్జర్లాండ్ సంబంధాల పట్ల ఆయన నిబద్ధతను నేను అభినందిస్తున్నాను. గత ఏడాది అక్టోబర్‌లో ఆయన వ్యక్తిగత మద్దతుతోనే మేము దేశాలతో చారిత్రాత్మక వాణిజ్య, ఆర్థిక భాగస్వామ్య ఒప్పందంపై సంతకం చేశాం. యూరోపియన్ ఆర్థిక కూటమితో భారతదేశం కుదుర్చుకున్న మొదటి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఇదే." అని ప్రధాని మోదీ అన్నారు.

ఫారమ్-6 మార్పులకు అనుమతి ఇవ్వలేదు

(మొదటిపేజీ తరువాయి)

ఫారమ్-6ను సవరించలేదని ఎన్నికల సంఘం చెబుతోంది. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (సర్) కోసం కొత్త ఓటర్లకు అదనపు డిక్లరేషన్ మాత్రమే జత చేశామని వివరిస్తోంది. ఈ అదనపు ప్రకటనను జులైలో చేర్చారు. ఇందులో తల్లిదండ్రులు లేదా తాత, అమ్మమ్మల పాత ఓటరు జాబితా వివరాలను అనుసంధానించాల్సి ఉంటుంది. ఫారమ్-6 రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్-1960లో భాగం. ఈ నిబంధనల్లో మార్పులు చేయాలంటే అధికారికంగా సవరణ చేయాల్సి ఉంటుంది. సెప్టెంబరు 29న తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే ఈ అంశాన్ని లేవనెత్తారు. ఫారమ్-6 మార్పులకు సంబంధించి ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి ప్రతిపాదన తమ వద్ద లేదని న్యాయశాఖ ఆర్టీఐ సమాధానంలో చెప్పినట్లు ఆయన తెలిపారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఒంటరిగానే నిర్ణయాలు తీసుకున్నారా? అనే అంశంపైనా సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. ఈ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వానికి, భారత ఎన్నికల సంఘానికి (ఈసీఐ) నోటీసులు జారీ చేసింది. వారం రోజుల్లోగా తమ స్పందన తెలియజేయాలని ఆదేశించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లపై విచారణ జరిపింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, ఫారం 6లో మార్పులు వంటి పలు కీలక నిర్ణయాలను సీఈసీ జ్ఞానేశ్ కుమార్ మిగతా ఇద్దరు కమిషనర్ల ఆమోదం లేకుండా ఏకపక్షంగా తీసుకున్నారని పిటిషనర్లు ఆరోపించారు. ఎన్నికల సంఘం వంటి బహుళ సభ్యుల కమిషన్‌లో నిర్ణయాలు ఏకగ్రీవంగా లేదా మెజారిటీ ప్రాతిపదికన జరగాలని, కానీ ఇక్కడ అలా జరగలేదని వారు కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ఈసీ తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తామని స్పష్టం చేసింది. "రాజ్యాంగబద్ధమైన సంస్థలు చట్టానికి లోబడి పనిచేయాలి. ఒకవేళ తీసుకున్న నిర్ణయాలు చట్టవిరుద్ధమని తేలితే, వాటిని రద్దు చేస్తాం" అని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. అయితే, సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ విధులకు ఆటంకం కలిగించేలా లేదా ఆయనను సస్పెండ్ చేసేలా ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి కోర్టు నిరాకరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘానికి ఉన్న అధికారాలను సీఈసీ ఒక్కరే కాకుండా, ముగ్గురు సభ్యుల కమిషన్ సంయుక్తంగా వినియోగించేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్లు తమ పిటిషన్‌లో కోరారు. ప్రస్తుతం సుప్రీంకోర్టు నోటీసులతో ఈ వ్యవహారంపై కేంద్రం, ఈసీ ఎలాంటి వివరణ ఇస్తాయనేది ఆసక్తికరంగా మారింది. గత 10 నెలల్లో 'సర్'కు సంబంధించిన నిర్ణయాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు ఇటీవల ఓ కథనం వెలువడిన విషయం తెలిసిందే.



వణికిస్తున్న అనుమానాస్పద వైరస్

(మొదటిపేజీ తరువాయి)

వ్యాధి గురించి తమకు సమాచారం ఉందని అన్నారు. ఈ పరిస్థితిని అమెరికా వ్యాధి నియంత్రణ, నివారణ కేంద్రాల(సీడీసీ)తో పాటు ఇతర సంస్థలు నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ మాజీ అధికారి డాన్ హాఫ్‌మెన్ మాట్లాడుతూ, ఈ ఘటనకు సంబంధించిన సమాచారాన్ని అమెరికా గూఢచార యంత్రాంగం సేకరిస్తున్నట్లు తెలిపారు. సైబీరియాలోని యాంటీ-ప్లేగ్? పరిశోధన కేంద్రంలో ఇటీవల ఓ ప్రమాదం జరిగినట్లు సీఎన్‌ఎస్ వార్త సంస్థ నివేదించింది. ఆ తర్వాత అక్కడ పనిచేసిన ఒక ల్యాబరేటరీ టెక్నీషియన్? తెలియని ఇన్?ఫెక్షన్?తో మరణించారు. ఇర్కుట్స్క్? సమీపంలోని షెలెఖోవ్?లో ఉన్న యాంటీ-ప్లేగ్? రీసెర్చ్? ఇన్?స్టిట్యూట్?లో ఈ ఘటన జరిగిందని రష్యా ప్రభుత్వ వార్త సంస్థ టాస్ పేర్కొంది. మరోవైపు అంటువ్యాధుల పర్యవేక్షణ సంస్థ రోస్పోట్రెబ్నాడ్జోర్? దీనిపై కీలక విషయాలు వెల్లడించింది. సదరు ఉద్యోగి మరణానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని పేర్కొంది. అతనికి న్యుమోనియా లాంటి లక్షణాలు మాత్రం కనిపించాయని, అయితే ఆ వ్యాధి లేదా ఇన్?ఫెక్షన్ ఏమిటో ఇంకా నిర్ధరణ చేయాల్సి ఉందని పేర్కొంది. ఇర్కుట్స్క్? , షెలెఖోవ్? నగరాల్లో పారిశుద్ధ్యం లేక అంటువ్యాధులు బాగా ప్రబలుతున్నాయని రోస్పోట్రెబ్నాడ్జోర్? పేర్కొంది. ఏది ఏమైనపప్పటికీ, ల్యాబ్? ఉద్యోగి మృతి కేసులో తాము ప్రత్యేక ప్రోటోకాల్?ను అమలు చేస్తున్నట్లు తెలిపింది. అయితే న్యూమోనిక్ ప్లేగ్? సంభవించి ఉండవచ్చనే ఆందోళనలు చెలరేగాయి. మరణించిన ల్యాబ్ టెక్నీషియన్? ఒక 28 ఏళ్ల మహిళ అని, ఆమె బహుశా ప్లేగ్? వ్యాధితో మరణించి ఉంటుందని బురియాటియా రిపబ్లిక్ నాయకుడు అలెక్సీ సిడెనోవ్? పేర్కొన్నారు. ప్లేగ్ వ్యాధి వ్యాపిస్తోందని వార్తల నేపథ్యంలో, ప్రధాన వైద్యాధికారులతో స్థానిక అంటువ్యాధుల నివారణ మండలి అత్యవసర సమావేశం నిర్వహించింది. ఆ తర్వాత ఇర్కుట్స్క్? గవర్నర్? ఇగోర్ కోబ్జెన్? మాట్లాడుతూ, ప్రజలు ఆందోళన చెందవద్దని, ప్రశాంతంగా ఉండాలని కోరారు. షెలెఖోవ్ పరిసర ప్రాంతాల్లో అదనపు భద్రతా చర్యలు ఏర్పాటు చేశామని చెప్పారు. మరోవైపు ఇన్?ఫెక్షన్? ప్రబలిన పరిశోధన కేంద్రానికి సమీపంలో ఉన్న అల్యూమినియం కర్మాగారం తమ సిబ్బందిని ముఖానికి మాస్కులు ధరించాలని ఆదేశించింది. సదరు కర్మాగారం అధిపతి ఆర్టెమ్ ఫోమినిఖ్? మాట్లాడుతూ, ఈ ఇన్?ఫెక్షన్ వ్యాప్తిపై దేశంలో ఊహాగానాలు, రూమర్లు, పరస్పర విరుద్ధంగా ఉన్న నివేదికలు ప్రచారంలో ఉన్నాయని అన్నారు. ప్రజలు వాటిని నమ్మవద్దని, ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాదు మరణించిన ల్యాబ్? టెక్నీషియన్?తో సన్నిహితంగా ఉన్న వారందరినీ వైద్యుల పర్యవేక్షణలో ఉంచారని, ప్రస్తుతం వారిలో ఎలాంటి వ్యాధి లక్షణాలు కనిపించలేదని ఆయన అన్నారు.

ఓటుకు నోటు కేసులో కీలక మలుపు..

సుప్రీంకోర్టులో స్టీఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్

బాధితుడిగా వాదనలు వినాలని కోర్టుకు విజ్ఞప్తి

రేవంత్ రెడ్డి పిటిషన్‌పై వాడీవేడీగా విచారణ

హైదారాబాద్, అక్టోబర్ 05 : తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన 2015 నాటి ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన ఫిర్యాదుదారు, నామినేటెడ్ మాజీ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన వాదనలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ ఆయన సర్వోన్నత న్యాయస్థానంలో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా అదనపు వాదనలు వినిపించేందుకు తనకు అవకాశం కల్పించాలని స్టీఫెన్‌సన్ తన పిటిషన్‌లో కోరారు. ప్రధాన ఫిర్యాదుదారుగా తన వాదనలను వినడం నిష్పక్షపాత విచారణకు అత్యంత కీలకమని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు నివేదించారు. ఈ ఇంప్లీడ్ పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంటూ, తదుపరి విచారణను వాయిదా వేసింది. 2015 జూన్‌లో జరిగిన తెలంగాణ శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. టీడీపీ అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేసేందుకు అప్పటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి (ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి) రూ. 50 లక్షలు అడ్వాన్స్‌గా ఇచ్చేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసి రేవంత్ రెడ్డి సహా ముగ్గురిని అరెస్ట్ చేయడంతో పాటు నగదును స్వాధీనం చేసుకుంది. ఈ కేసులో ఆడియో, వీడియో రికార్డింగులను కీలక ఆధారాలుగా పేర్కొన్నారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుగుతున్న తరుణంలో స్టీఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తాజా పరిణామాలతో తెలుగు రాష్ట్రాల రాజకీయ, న్యాయ వర్గాల్లో ఈ కేసు మరోసారి చర్చనీయాంశంగా మారింది. తదుపరి విచారణలో ధర్మాసనం ఎలాంటి నిర్ణయం తీసుకోనుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

మమ్మల్ని ఎవరూ పెళ్లి చేసుకోవడం లేదు సార్!

(మొదటిపేజీ తరువాయి)

మారింది. మైసూరు జిల్లాలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఓ యువరైతు, తమ గోడును నేరుగా డీకే శివకుమార్ ముందుంచారు. "గ్రామాల్లో యువకులకు సొంత ఇళ్లు, పొలాలు ఉండి, కష్టపడి పనిచేస్తున్నా పెళ్లిళ్లు కావడం లేదు. అమ్మాయిలు, వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఉద్యోగులు, ఎక్కువ జీతం వచ్చే వారినే కోరుకుంటున్నారు. దీంతో 30, 40 ఏళ్లు దాటినా చాలా మంది బ్రహ్మచారులుగానే మిగిలిపోతున్నారు. ఈ మానసిక వేదనతో కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గ్యారంటీలు ఇచ్చినట్లే, మా పెళ్లిళ్ల సమస్యను ఆరో గ్యారంటీగా భావించి పరిష్కరించాలి" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యువరైతు వినతికి డీకే శివకుమార్ మొదట ఆశ్చర్యపోయినా, ఆ తర్వాత అతడు చెప్పేది శ్రద్ధగా విన్నారు. సభలో కొందరు నవ్వడంతో, ఇది నవ్వుకోవాల్సిన విషయం కాదని, తీవ్రమైన సామాజిక సమస్య అని వారికి సూచించారు. మారుతున్న సామాజిక ప్రాధాన్యతలు, పట్టణ జీవనశైలి ప్రభావం, ఉద్యోగాల స్వరూపం వంటివి వివాహ నిర్ణయాలను ప్రభావితం చేస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వీడియో వైరల్ కావడంతో, వ్యవసాయంపై యువతలో తగ్గుతున్న ఆసక్తి, గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు వంటి అంశాలపై విస్తృత చర్చ జరుగుతోంది. మంచి ఆస్తులున్న భూస్వాములకు కూడా ఇలాంటి ఇబ్బందులు తప్పడం లేదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

శంషాబాద్ విమానాశ్రయంలో బంగారం సీజ్

రూ.1.20 కోట్ల విలువైనదిగా గుర్తింపు

హైదారాబాద్, అక్టోబర్ 05 : శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జీఐఏ)లో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు భారీగా బంగారం పట్టుకున్నారు. సోమవారం ఓ ప్రయాణికుడి నుంచి సుమారు 800 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ. 1.20 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. పక్కా సమాచారం మేరకు డీఆర్ఐ అధికారులు ఈ ఆపరేషన్ నిర్వహించారు. తిరుచ్చిరాపల్లి నుంచి ఇండిగో విమానంలో వచ్చిన ఓ ప్రయాణికుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని హైదరాబాద్‌కు చెందిన నగల వ్యాపారిగా గుర్తించారు. అతని లగేజీని తనిఖీ చేయగా, అక్రమంగా తరలిస్తున్న బంగారు ఆభరణాలు బయటపడ్డాయి. తొలుత కస్టమ్స్ అధికారులు సాధారణ తనిఖీల్లో ఈ బంగారాన్ని గుర్తించారు. అనంతరం ప్రయాణికుడిని విచారణ కోసం డీఆర్ఐ అధికారులకు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

పోలీస్ స్టేషన్‌లో చిరు వ్యాపారి ఆత్మహత్య యత్నం.

పోలీసులు వేధిస్తున్నారని ఆరోపణ.

వేగుచుక్క న్యూస్:నిజామాబాద్

జిల్లా భీంగల్ పోలీస్ స్టేషన్ అవరణలో చిరు హోటల్ వ్యాపారి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించు కున్నాడు. ఈ సంఘటన సోమవారం చోటుచేసుకుంది. భీంగల్ పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో పొలాస సుధాకర్ అనే వ్యక్తి చాయ్ హోటల్ నిర్వహిస్తున్నాడు. ఇటీవల కాలంలో రాత్రివేళ నిర్ణీత సమయం గడిచిన తర్వాత హోటల్ తెరిచి ఉంచారని సుధాకర్ పై పోలీసులు ఈ పిట్టి కేసు నమోదు చేశారు. అయితే స్థానికంగా ఇతరులు అర్ధరాత్రి 12 గంటల వరకు హోటళ్ళు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లు, బిర్యాని పాయింట్ లు తెరిచి ఉంచిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా, తనపై కావాలనే కేసు పెట్టి వేదిస్తున్నారని సుధాకర్ కుటుంబ సభ్యుల వద్ద వాపోయారు. సోమవారం పోలిస్ స్టేషన్ కు రావాలని చెప్పడంతో అక్కడికి ఉదయం వెళ్లిన సుధాకర్ తనతో పాటు ప్లాస్టిక్ బాటిల్ లో తెచ్చుకున్న పెట్రోల్ ను పోలిస్ స్టేషన్ ఆవరణలో ఒంటిపై పోసుకుని నిప్పంటించుకున్నాడు. పెట్రోల్ పోసుకున్న సుధాకర్ మంటలు తాళ లేక స్టేషన్ అవరణ అంతకలియ తిరిగి పోర్లాడాడు. స్థానికులు వెంటనే అక్కడ ఉన్న ఇసుక, మట్టిని చల్లి మంటలను అర్పారు. అప్పటికే స్థానికులు సుధాకర్ ను మంటల నుంచి కాపాడేందుకు ప్రయత్నించగా సగం ఒళ్ళు కాలిపోయింది. వెంటనే అంబులెన్సు ద్వారా చికిత్స నిమిత్తం సుధాకర్ ను నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ ఘటనపై బాధిత కుటుంబ

సభ్యులు పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన నిర్వహించారు.

పోలీసుల తప్పేమిలేదు: పోలీస్ కమీషనర్ సాయి చైతన్య.

భీంగల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఒక వ్యక్తి పెట్రోల్ బాటిల్ అగ్గిపెట్టె తీసుకొని వచ్చి తన ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. అక్కడే ఉన్నటువంటి పోలీసు సిబ్బంది ,స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులు మంటలు ఆర్పి అతనిని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించడం జరిగింది. అక్కడ ప్రాథమిక సమాచారం ప్రకారం పొలస సుధాకర్ భీంగల్ నివాసి అతను పాత బస్టాండ్ భీంగల్ లో ఒక టీ స్టాల్ నడుపుకుంటూ జీవిస్తున్నాడు. అతని షాప్ కు ఎదురుగా ఉన్నటువంటి ఒక కిరాణా షాప్ అతను నా దగ్గర సిగరెట్లు కొనడం లేదు అని అతని దగ్గరికి ఇద్దరు రిపోర్టర్లను పంపించి బెదిరించడం జరిగింది. అదేవిధంగా అర్ధరాత్రి వరకు లో షాపు నడిపిస్తున్నాడని పోలీసు వారు డ్యూటీ లో భాగముగా అతనిపై ఈ పెట్టి కేసు వేయడం జరిగింది. రిపోర్టర్ బెదిరించిన విషయాన్ని మనసులో పెట్టుకొని సుధాకర్ అనే వ్యక్తి పోలీస్ స్టేషన్ వచ్చి ఆవరణలో నిప్పంటించుకోవడం జరిగింది. ఇట్టి విషయంలో పోలీసు వ్యవస్థకు గాని అతనికి గాని ఎలాంటి ప్రత్యక్ష సంబంధం లేదని సిపి ఒక ప్రకటనలో తెలిపారు.

భీంగల్ ఎస్ఐ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి: మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి.

భీంగల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై తిరుపతి వేధింపులు తాళలేక నిరుపేద వెనుకబడిన తరగతికి చెందిన పొలాస సుధాకర్ అనే వ్యక్తి ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం అత్యంత బాధాకరమని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. రోడ్డు పక్కన టీస్టాల్ నడుపుకుంటూ జీవనం సాగించే ఒక సామాన్యున్ని పోలీసు అధికారి ప్రాణాల మీదికి తెచ్చే స్థాయికి వేధించడం గర్హనీయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సై తిరుపతి విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేయడం, అక్రమ ఇసుక వ్యాపారులతో చేతులు కలిపి దందాలు నడపడం, అమాయకులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి చితకబాది బూతులు తిడుతూ దౌర్జన్యాలు చేయడం నిత్యకృత్యంగా మార్చుకున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. ఈ అరాచకాలపై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ దృష్టికి గతంలోనే పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ, పట్టించుకోక పోవడం వల్లే ఇష్టారాజ్యంగా వ్యవహరించారని అన్నారు. పోలస సుధాకర్ ఆత్మహత్యయత్నం విషయంలో పోలీస్ లది ఎలాంటి ప్రమేయం లేదని పోలిస్ కమీషనర్ మాట్లాడటం పూర్తిగా బాధ్యతరహిత్యం అని ఎమ్మెల్యే అన్నారు. బాధితుడు పోల సుధాకర్ హాస్పిటల్ లో మీడియాతో మాట్లాడుతూ, భీంగల్ ఎస్ఐ తిరుపతి, కానిస్టేబుల్ లు ఇద్దరు తనను తరుచు వేదిస్తూ న్నారు అని అంత క్లియర్ గా చెప్పిన తరువాత కుడా సీపీ ఇందులో ఎస్. ఐ, పోలీసుల ప్రమేయం లేదని చెప్పడం సరైంది కాదన్నారు

విద్యార్థిపై దాడి చేసిన ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి.

- పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు ఎం.నరేందర్ డిమాండ్.

వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:

విద్యార్థిపై దాడి చేసిన ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు ఎం.నరేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ప్రగతీశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నిజామాబాద్ రూరల్, కామారెడ్డి సంయుక్త జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు ఎం నరేందర్ , మాట్లాడుతూ, ఆర్మూర్ డివిజన్ పరిధిలోని మోర్తాడ్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఆరవ తరగతి విద్యార్థి నవీన్ పై అదే పాఠశాలలో ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ ఏ కారణం లేకుండా విద్యార్థులపై అతి కిరాతకంగా హింసించి వాతలు వచ్చే విధంగా కొట్టాడని.. విద్యార్థులకు ప్రేమ పూర్వకంగా విద్య నేర్పాలి.. వారికి శ్రద్ధ కలిగే విధంగా శిక్షణ కొనసాగాలి,పిల్లలు తప్పు చేస్తే తల్లిదండ్రులను పిలిచి కౌన్సెలింగ్ చేయాలి కానీ ఆసుపత్రికి పాలయ్యే విధంగా కొట్టడం, హింసించడం సమంజసమైంది కాదని వారు తెలిపారు. ముఖ్యంగా దళిత, ఎస్టి విద్యార్థులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన హాస్టల్ భవనాలలో ఏ విధంగా శిక్షణ ఇస్తున్నారు.. వీరి స్కూల్ అటెండెన్స్ ఏ విధంగా ఉంది కనీసం రెండు మూడు నెలలకు ఒకసారి సమీక్ష జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అట్లాగే విద్యార్థికి చికిత్స కోసం అయ్యే ఖర్చు అంత ప్రభుత్వమే భరించాలి అని ఆయన తెలిపారు ఈ ఘటనపై విచారణ జరిపి భవిష్యత్తులో ఏ విద్యార్థి పై ఇలాంటి చర్యలు ఉపాధ్యాయులు చేపట్టకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా కార్యదర్శి దుర్గాప్రసాద్ , ఏరియా అధ్యక్షుడు డి. నిఖిల్ , ప్రధాన కార్యదర్శి ఈ.రాజు , ఏరియా నాయకులు వినోద్ , రాజేష్ , శివ, కుటుంబ సభ్యులు గణేష్ , కళావతి , సురేష్ , స్వప్న , పాల్గొన్నారు.

ఎత్తైన పర్వతాన్ని అధిరోహించిన.. విద్యార్థికి కలెక్టర్ సన్మానం.

వేగుచుక్క న్యూస్,కామారెడ్డి జిల్లా:

హిమాచల్ ప్రదేశ్‌లోని తరంగ్ 2 పర్వతం 6,021 మీటర్ల ఎత్తైన పర్వతాన్ని అధిరోహించిన గిరిజన విద్యార్థివి బన్నీని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సోమవారం ఘనంగా సన్మానించారు. కామారెడ్డి జిల్లా, రాజంపేట మండలం ఎల్లాపూర్ తండాకు చెందిన తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల, కామారెడ్డిలో బీకాం తుది సంవత్సరం చదువుతున్న విశ్లావత్ బన్నీ హిమాచల్ ప్రదేశ్‌లోని 6,021 మీటర్ల ఎత్తైన పర్వతాన్ని అధిరోహించి చారిత్రాత్మక ఘట్టాన్ని నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విద్యార్థి విశ్లావత్ బన్నీని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యతో పాటు సాహస క్రీడల్లోనూ ప్రతిభ కనబరుస్తూ జిల్లాకు గుర్తింపు తీసుకురావడం అభినందనీయమన్నారు. బన్నీ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఇతర విద్యార్థులు కూడా తమ ప్రతిభను వివిధ రంగాల్లో చాటాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సామ్ కోషి

హైదరాబాద్, అక్టోబర్ 05 : తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూ ర్తిగా సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ పి. సామ్ కోషి నియమితులయ్యారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ సుప్రీంకోర్టు న్యాయమూ ర్తిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో.. ఆయన స్థానంలో జస్టిస్ సామ్ కోషి తాత్కాలిక ప్రధాన న్యాయ మూర్తిగా బాధ్యతలు చేపట్టనున్నారు. జస్టిస్ పి. సామ్ కోషికి సుదీర్ఘ న్యాయ అనుభవం ఉంది. 1967 ఏప్రిల్ 30న జన్మించిన ఆయన.. 1987లో కామర్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ, 1990లో న్యాయశాస్త్రంలో డిగ్రీ పూర్తి చేశారు. 1991 మార్చి 9న న్యాయవాదిగా నమోదు చేసుకుని న్యాయవృత్తిలోకి ప్రవేశించారు. సివిల్, రాజ్యాంగ, సర్వీస్, కార్మిక చట్టాలకు సంబంధించిన కేసుల్లో వాదనలు వినిపించారు. తొలుత మధ్యప్రదేశ్ హైకోర్టు జబల్‌పూర్‌లో 1991 నుంచి 2000 అక్టోబర్ వరకు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. అనంతరం 2000 నవంబర్ నుంచి ఛత్తీస్‌గఢ్ హైకోర్టు బిలాస్‌పూర్‌లో ప్రాక్టీస్ చేస్తూ దాదాపు 13 ఏళ్ల పాటు న్యాయవాదిగా కొనసాగారు. న్యాయవాదిగా ఉన్న సమయంలో ప్రభుత్వానికి కూడా న్యాయసేవలు అందించారు. 2002 నుంచి 2004 వరకు ఛత్తీస్‌గఢ్ హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేశారు. 2005-06లో డిప్యూటీ అడ్వకేట్ జనరల్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. హిదాయతుల్లా నేషనల్ లా యూనివర్సిటీ, రాయ్‌పూర్ అకాడమిక్ కౌన్సిల్‌లో సభ్యుడిగా కూడా పనిచేశారు. న్యాయవాదిగా ఉన్న సమయంలో సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే, కోల్ ఇండియా లిమిటెడ్, సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్, నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం తదితర ప్రముఖ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు న్యాయపరమైన వ్యవహారాల్లో ప్రాతినిధ్యం వహించారు. సుదీర్ఘ న్యాయవాద వృత్తి అనంతరం 2013 సెప్టెంబర్ 16న ఛత్తీస్‌గఢ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా జస్టిస్ సామ్ కోషి నియమితులయ్యారు. అనంతరం 2016 మార్చి 8న శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. న్యాయమూర్తుల బదిలీలో భాగంగా తెలంగాణ హైకోర్టుకు బదిలీ అయిన ఆయన.. 2023 జూలై 27న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. అప్పటి నుంచి తెలంగాణ హైకోర్టులో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ సీనియర్ న్యాయమూర్తిగా కొనసాగుతున్నారు. జస్టిస్ సామ్ కోషికి తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి బాధ్యతలు నిర్వహించడం ఇది మొదటిసారి కాదు. గతంలో 2025 జూలై 18 నుంచి 19 వరకు అప్పటి ప్రధాన న్యాయమూర్తి అందుబాటులో లేని సమయంలో తాత్కాలికంగా చీఫ్ జస్టిస్ విధులను నిర్వహించారు. ఇప్పుడు జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన నేపథ్యంలో మరోసారి తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ పి. సామ్ కోషి బాధ్యతలు చేపట్టనున్నారు. దాదాపు మూడు దశాబ్దాల న్యాయవృత్తి అనుభవం, ప్రభుత్వ న్యాయవాదిగా, డిప్యూటీ అడ్వకేట్ జనరల్‌గా పనిచేసిన అనుభవం, ఛత్తీస్‌గఢ్ హైకోర్టు అదనపు, శాశ్వత న్యాయమూర్తిగా నిర్వహించిన బాధ్యతలు, తెలంగాణ హైకోర్టులో సీనియర్ న్యాయమూర్తిగా కొనసాగుతున్న అనుభవం.. ఇవన్నీ జస్టిస్ సామ్ కోషి న్యాయ ప్రస్థానంలో కీలక మైలురాళ్లుగా నిలిచాయి. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా ఆయన బాధ్యతలు చేపట్టడంతో తెలంగాణ హైకోర్టు పరిపాలనా వ్యవహారాల్లో ఆయన సుదీర్ఘ న్యాయ అనుభవం కీలకంగా మారనుంది.

ఇరాన్-అమెరికా మధ్య సంఘర్షణల వల్లే ఇంధన సంక్షోభం

కానీ సవాళ్లను అధిగమిస్తామనే నమ్మకం ఉంది
భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 05 : అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరల పెరుగుదలపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ స్పందించారు. బ్యారెల్‌కు 100 డాలర్లను మించి ముడి చమురు ధరలు పెరిగాయి. ఈ ప్రభావం పెట్రోల్, డీజిల్ ధరలపై పడుతోంది. ఇప్పటికే ప్రైవేట్ ఇంధన సరఫరా సంస్థ నయరా ఎనర్జీ ఇటీవల పెట్రోల్, డీజిల్ ధరలను పెంచింది. లీటర్ పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 పెంచింది. దీంతో రానున్న రోజుల్లో ప్రభుత్వ రంగ ఆయిల్ కంపెనీలు కూడా ఇంధన ధరలను పెంచుతాయనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. చమురు ధరలు 100 డాలర్లను దాటినప్పుడు పరిస్థితులు సాధారణంగా ఉన్నాయని చెప్పలేమని వ్యాఖ్యానించారు. ఇరాన్-అమెరికా మధ్య సంఘర్షణల ప్రభావం వల్లే ఇంధన సంక్షోభం నెలకొందని అన్నారు. "క్రూడ్ ఆయిల్ ధరలు అస్థిరతతో కొనసాగుతున్నాయి. చమురు ధరలలో భారీ పెరుగుదల మార్కెట్ అనిశ్చితికి ప్రతిబింబంగా చెప్పవచ్చు. కొనసాగుతున్న సంఘర్షణల మధ్య ప్రపంచ ఆర్థిక వ్యవస్థ సాధారణ స్థితికి చాలా దూరంలో ఉంది. బ్యారెల్‌కు 100 డాలర్ల కంటే ఎక్కువ ముడి చమురు ధరలు సూచిస్తున్నాయి. ధరలు ఇంకా సాధారణ స్థితికి రాలేదు. ఇరాన్-అమెరికా మధ్య ఘర్షణ ప్రభావాన్ని కేవలం ఆర్థిక కోణంలోనే చూడకూడదు. ఇంధన సరఫరాకు అంతరాయం వల్ల సామాన్య కుటుంబాలు, ఉపాధి, జీవనోపాధిపై ప్రత్యక్షంగా ప్రభావం పడుతుంది. మనకు ఏమాత్రం సంబంధం లేని సంఘర్షణల వల్ల మూల్యం చెల్లిస్తున్నాం. ఇంధనం, వాణిజ్య రాకపోకలను పునరుద్ధరించాలని భారతదేశం కోరుతుంది" అని జైశంకర్ పేర్కొన్నారు. ఈ పరిస్థితి నుండి వెలువడే ఎలాంటి ఫలితమైనా అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఉంటుందని జైశంకర్ నొక్కి చెప్పారు. ప్రపంచ ఇంధన మార్కెట్లు, అంతర్జాతీయ వాణిజ్యంపై ఇరాన్ సంఘర్షణ విస్తృత ప్రభావంపై ఆందోళనలు తీవ్రమవుతున్న నేపథ్యంలో జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. కాగా ఇంధన ధరలపై పెరుగుదలపై వాహనదారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. పెట్రోల్, డీజిల్ పెరుగుదల రవాణ రంగంపై పడుతోంది. రవాణ ఖర్చులు పెరగడం వల్ల నిత్యావసర సరుకుల ధరలు కూడా పెరుగుతున్నాయి. ఇది సామాన్యులపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపిస్తుంది.

మహబూబ్‌నగర్ టూ రాయచూర్ 4 లైన్ల రోడ్డు సిద్ధం

హైదరాబాద్ - పనాజీ కారిడార్‌లో కీలక అడుగు

హైదరాబాద్ మహబూబ్‌నగర్ టూ రాయచూర్ మార్గం నాలుగు లేన్ల రహదారిగా విస్తరించనుంది. దీనివల్ల ప్రయాణికులు మహబూబ్‌నగర్ నుంచి రాయచూర్‌కు కేవలం ఒక గంటలోపే తమ గమ్యస్థానాన్ని చేరుకోగలుగుతారు. ఈ మార్గం హైదరాబాద్ - గోవా (పనాజీ) సెక్షన్ పరిధిలో మహబూబ్?నగర్? టూ రాయచూర్? (ఎన్?హెచ్?-167) ఒక కీలకమైన మార్గం. మొదట్లో ఇది సింగిల్ లేన్ రోడ్డుగా ఉండేది. కానీ 2012లో దీనికి జాతీయ రహదారి హోదా లభించింది. అప్పుడు కేంద్రం దీనిని 100 అడుగుల వెడల్పుతో రెండు లేన్ల రహదారిగా విస్తరించడానికి నిధులు మంజూరు చేసింది. 2013 నుంచి 2015 మధ్య ఆ విస్తరణ పనులు జరిగాయి.గోవాకు వెళ్లడానికి మూడు ప్రధాన మార్గాలు ఉన్నప్పటికీ, పర్యాటకులు ఎక్కువగా హైదరాబాద్-మహబూబ్‌నగర్-రాయచూర్ మార్గాన్నే ఎంచుకుంటారు. గోకర్ణ, మురుడేశ్వర్, హుబ్లీ, విజయపుర వంటి ప్రాంతాలకు వెళ్లడానికి కూడా ప్రయాణికులు ఇదే మార్గాన్ని ఉపయోగిస్తారు. పెరుగుతున్న వాహనాల రద్దీ, ప్రమాదాల దృష్ట్యా, కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది నాలుగు లేన్ల విస్తరణ ప్రాజెక్ట్ కోసం రూ.2,500 కోట్లు విడుదల చేసింది. రూ.2,278.38 కోట్ల విలువైన టెండర్ ఖరారై, ఒక సంస్థకు కాంట్రాక్ట్ అప్పగించింది. ప్రస్తుతం ఈ రహదారిని అత్యాధునిక పద్ధతులతో మొత్తం 200 అడుగుల వెడల్పుతో నిర్మిస్తున్నారు. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో తమ వ్యవసాయ భూములు, ఇళ్లను కోల్పోయిన 850 మంది నిర్వాసితులకు రూ.123 కోట్ల పరిహారం చెల్లించారు. మహబూబ్‌నగర్‌లో 80.01 కిలోమీటర్ల పొడవైన రహదారిని నిర్మిస్తున్నారు. ఇది పాలమూరు యూనివర్సిటీ (పీయూ) నుంచి ప్రారంభమై మన్యంకొండ, దేవరకద్ర, మరికల్, జక్లేర్, మక్తల్, మగనూరు మీదుగా గూడెబల్లూరు వరకు విస్తరించి ఉంటుంది. ప్రతి 20 మీ.లకు ఒకచోట ఇప్పుడున్న రెండు వరుసల రోడ్డుకు మధ్యలో పీసీఎల్ (ప్రపోజ్డ్? సెంటర్? లైన్?) మార్క్? వేస్తూ ఇరువైపులా ముళ్లచెట్లు, పొదలను తొలగిస్తున్నారు.

ఫారం 6ను చట్టవిరుద్ధంగా, ఏకపక్షంగా మార్చారు

న్యూఢిల్లీ: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సమయంలో ఫారమ్-6 మార్పులను తాము ఆమోదించలేదని సుప్రీం కోర్టు స్పష్టం చేసిన వేళ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. జ్ఞానేశ్ కుమార్ నిబంధనలకు విరుద్ధంగా, ఏకపక్షంగా ఫారమ్-6లో మార్పులు చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంపై జరిగిన ఈ నేరపూరిత దాడిలో జజుజతో పాటు బాధ్యులైన ప్రతి ఒక్కరినీ జవాబుదారీగా నిలదీస్తామని ఆయన హెచ్చరించారు. జ్ఞానేష్ కుమార్ ఫారం 6ను చట్టవిరుద్ధంగా, ఏకపక్షంగా మార్చారని ఇప్పుడు నిస్సందేహంగా రుజువైందని అన్నారు. బీజేపీకి సహాయం చేయడానికి ఆయన తన పదవిని దుర్వినియోగం చేస్తున్నాడనడానికి ఇది మరో రుజువు అని తెలిపారు. తన ఆరోపణకు మద్దతుగా గతంలో ఈసీఐ విడుదల చేసిన పత్రికా ప్రకటన చిత్రాన్ని కూడా పంచుకున్నారు. అందులో "సర్ కోసం ఫారం 6కు జతచేసిన ప్రకటనను సుప్రీంకోర్టు సమర్థించింది. సర్ లేని కాలానికి, నిబంధనల (ఓటర్ల నమోదు నిబంధనలు 1960) ప్రకారం వర్తించే ఫారాలను ఉపయోగించాలి." అని అందులో ఉంది. మరోవైపు ప్రక్రియలో జరిగిన పేర్ల తొలగింపులు రాజ్యాంగం, ఎన్నికల ప్రక్రియ మౌలిక సూత్రాలకు పూర్తిగా విరుద్ధమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరిగాయని ప్రజలు ఇప్పుడు గ్రహించారని ఆమె స్పష్టం చేశారు. "జరిగిన ఈ తొలగింపులు మన రాజ్యాంగం, ఎన్నికల ప్రక్రియ స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టంగా తెలుస్తోంది. దీనిపై మేము నిరసన వ్యక్తం చేస్తున్నాం. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ప్రజలు గ్రహించారని నేను భావిస్తున్నాను. కాబట్టి మా నిరసనను కొనసాగిస్తాం." అని అన్నారు. సీఈసీ స్పష్టంగా, నిస్సందేహంగా అబద్ధం చెప్పారని కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ విరుచుకుపడ్డారు. ప్రధాని భయపడే జెన్ జెడ్ ఓటర్లను తొలగించడానికి సీఈసీ స్వయంగా ఫారం 6ను ఉద్దేశపూర్వకంగా సవరించారన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్? షాల ఆదేశాలతో రాజ్యాంగానికి తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. ఆప్ నేత మనీష్ సిసోడియా ఆ మార్పులపై ప్రశ్నలు లేవనెత్తారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి.

- ఉపాధ్యాయ దినోత్సవంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి పిలుపు.
- పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి.
- జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం.

వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, అక్టోబర్ 05

: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సమాజ ప్రగతిలో గురువుల పాత్ర ఎంతో కీలకమైనందున అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తూ ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేయాలని హితవు పలికారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయగా, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి గురుపూజోత్సవానికి శ్రీకారం చుట్టిన అనంతరం, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ముఖ్య అతిథుల చేతుల మీదుగా శాలువాలు, జ్ఞాపికలను బహూకరించి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలతో పోలిస్తే, ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు ఎంతో మెరుగైన బోధనా సామర్థ్యం, నైపుణ్యాలు కలిగి ఉన్నారని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ఉపాధ్యాయులు సైతం విద్యార్థులలో మెరుగైన విద్య, విజ్ఞానాన్ని పెంపొందిస్తూ సమాజ ప్రగతికి దోహదపడాలని కోరారు. ప్రభుత్వ బడుల పట్ల విద్యార్థుల్లో, వారి తల్లిదండ్రులలో నమ్మకాన్ని కలిగించాలన్నారు. విద్యా రంగంలో నిజామాబాద్ జిల్లాను అగ్రభాగాన నిలిపేందుకు అంకిత భావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి మాట్లాడుతూ, తరగతి గదిలోనే భావిభారత పౌరులు రూపొందుతారని, విద్యార్థులకు ఆయా సబ్జెక్టులతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, ధ్యానం, యోగా, పెద్దలను గౌరవించడం వంటి అంశాలను కూడా నేర్పించాలని కల్పించాలని సూచించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, సులభంగా విద్యార్థులు ఆకళింపు చేసుకునే రీతిలో ఆధునిక పద్ధతుల్లో బోధన చేయాలని హితవు పలికారు. ఈ దిశగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎఫ్.ఎల్.ఎన్ విధానంపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. అంకితభావం, నిబద్ధతతో విధులు నిర్వర్తించే ఉపాధ్యాయులకు
తప్పనిసరిగా తగిన గుర్తింపు
లభిస్తుందని, అదే సమయంలో విధుల పట్ల అలసత్వ ధోరణిని ప్రదర్శించే వారిపై చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. హక్కులను కోరుకోవడంలో తప్పు లేదని, అదే సమయంలో బాధ్యతలను సైతం గుర్తెరిగి సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సత్కరించారు. సాంస్కృతిక ప్రదర్శనలతో అలరింపజేసిన బాలికలకు జ్ఞాపికలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర గీత కార్మిక పారిశ్రామిక సంఘం చైర్మన్ శేఖర్ గౌడ్, జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్, డీ.ఐ.ఈ.ఓ రవికుమార్, డీ.సీ.ఈ.బీ సెక్రెటరీ సీతయ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలి.

- ఇచ్చిన హామీలు అమలు చేయాలి.
- సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డిమాండ్.

వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:

ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడి, ప్రజల సమస్యలను పరిష్కరించాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిజామాబాద్ అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుల పట్ల నిరంకుశ, నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నాయని ఆరోపించారు. నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి, ప్రజల నడ్డి విరుస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించడంలో నరేంద్ర మోడీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ చేయూత పెన్షన్లు అందజేయాలన్నారు. ముఖ్యంగా బీడీ కార్మికులకు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలలందరికీ చేయూత పెన్షన్లు ఇవ్వాలన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ మరియు నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించి, ప్రజలకు ఉపశమనం కలిగించాలన్నారు. రైతులకు విద్యుత్ కోతలు, వోల్టేజ్ లేకుండా 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలన్నారు రైతులందరికీ రుణమాఫీ సమగ్రంగా అమలు చేయాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సక్రమంగా, సమగ్రంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్, డివిజన్ కార్యదర్శులు ఎం.వెంకన్న, డి.రాజేశ్వర్, నగర కార్యదర్శి ఎం.సుధాకర్ జిల్లా నాయకులు కే.గంగాధర్, బి.మల్లేష్, డి.కిషన్, ప్రజా సంఘాల నాయకులు కే.సంధ్యారాణి, కే.గణేష్, అనిల్, సాయిబాబా, సాయరెడ్డి, లింగం, ఒడ్డెన్న, నసీర్, మున్నా, చరణ్, సృజన్, రమేష్, మానస, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 7న జిల్లాకు రాష్ట్ర బీసీ కమిషన్ రాక.

బహిష్కరణ ఘటనలపై బాధితులతో భేటీ కానున్న చైర్మన్, సభ్యులు.

కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి.

వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, అక్టోబర్ 5

: జిల్లాలోని పలు ప్రాంతాలలో చోటు చేసుకుంటున్న సామాజిక బహిష్కరణ ఘటనలపై బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ ఈ నెల 7న నిజామాబాద్ పర్యటనకు విచ్చేయనుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, డా. బాల లక్ష్మిలు సాంఘిక బహిష్కరణకు గురైన బాధితులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకోనున్నారని అన్నారు.

ఈ నెల 7న నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు బాధితులతో కమిషన్ ప్రతినిధులు ఫిర్యాదులను స్వీకరిస్తారని తెలిపారు. బాధితులు కమిషన్ చైర్మన్, సభ్యులను నేరుగా కలిసి విజ్ఞాపనలు, ఫిర్యాదులు అందజేయవచ్చని సూచించారు.

సైబర్ సెక్యూరిటీపై అవగాహన పెంచుకోవాలి.

- సైబర్ డ్వార్ ల్యాబ్స్‌కు చెందిన అమిత్ రాజ్ కర్మాకర్.
- తె. యూ. లో 'ఎథికల్ హ్యాకింగ్' పై వర్క్‌షాప్.

వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి:

విద్యార్థులు సైబర్ సెక్యూరిటీపై అవగాహన పెంచుకోవాలనీ, బాధ్యత యుతంగా ఉపయోగించుకోవాలని సైబర్ డ్వార్ ల్యాబ్స్‌కు చెందిన అమిత్ రాజ్ కర్మాకర్ సూచించారు. తెలంగాణ యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో సైబర్ డ్వార్ ల్యాబ్స్ సహకారంతో సోమవారం 'ఎథికల్ హ్యాకింగ్' అంశంపై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబర్ డ్వార్ ల్యాబ్స్‌కు చెందిన అమిత్ రాజ్ కర్మాకర్ ఆధునిక హ్యాకింగ్ విధానాలు, వాటి వల్ల ఎదురయ్యే సైబర్ ముప్పులు, వాటిని గుర్తించడం మరియు నివారించే మార్గాలపై అవగాహన కల్పించారు. డేటాబేస్ సర్వర్లపై సైబర్ దాడులు ఏ విధంగా జరగవచ్చో, వివిధ హ్యాకింగ్ పరికరాల ద్వారా సమాచారాన్ని దొంగిలించే అవకాశాలు, పెన్ కెమెరాల వంటి పరికరాలను దుర్వినియోగం చేసి ఫొటోలు, వీడియోలను సేకరించి బెదిరింపులకు పాల్పడే ప్రమాదాలను అర్థమయ్యే విధంగా వివరించారు. అదేవిధంగా, హ్యాకింగ్‌కు గురికాకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, హ్యాకింగ్ ప్రయత్నాలను గుర్తించే విధానాలు, సైబర్ దాడులను అడ్డుకునే మార్గాలను అమిత్ రాజ్ కర్మాకర్ ప్రాక్టికల్‌గా వివరించారు. విద్యార్థులు సైబర్ సెక్యూరిటీపై అవగాహన పెంచుకుని, సాంకేతికతను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. సైబర్ డ్వార్ ల్యాబ్స్‌కు చెందిన అంజనేయులు మాట్లాడుతూ, సాంకేతికంగా అభివృద్ధి చెందిన నేటి సమాజంలో విద్యార్థులు జాగ్రత్తగా వ్యవహరించాలని ఎలాంటి మోసాలకు గురికాకుండా చాకచక్యంగా ముందుకెళ్లాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. యాదగిరి రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. యాదగిరి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాంబాబు, డాక్టర్ జి. వాణి, డాక్టర్ కిరణ్ రాథోడ్, డాక్టర్ జ్యోత్స్న మరియు వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.